వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 20 నవంబర్ 2022

రాష్ట్ర స్థాయి క్రీడల్లో గెలుపొందిన రెవెన్యూ ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసలు

కడప, నవంబర్ 19 ప్రభాతవార్త : 6వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా పోటీలలో గెలు పొంది విజేతలుగా నిలిచిన జిల్లా రెవెన్యూ క్రీడాకా రులను కలెక్టర్ ప్రశంసించారు. రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా పోటీల్లో వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబ రిచి విజేతలుగా నిలిచిన రెవెన్యూ ఉద్యోగులు.. శనివారం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా.. కలెక్టర్ వారిని అభినంది జ్ఞాపికలు, క్రీడా సామగ్రి కిట్ ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లా సానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. క్రీడల వల్లనే శారీరక వ్యాయామం అందుతుందన్నారు. ప్రతి ఉద్యోగి వారికి ఇష్టమైన క్రీడను ఎంచుకుని క్రీడా పోటీల్లో పాల్గొంటూ మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. ఏ.పి.ఆర్. యెస్.ఏ. ప్రెసిడెంట్ ఆర్.జీవన్ చంద్ర శేఖర్, సెక్రెటరీ పి. అలీఖాన్, ఖోశాధికారి కె.పి. రొనాల్డ్ శామ్యూల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి

రాయచోటి.నవంబర్ 19 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలోని బిటెక్ చదివిన 18 నుంచి 28 సంవత్సరాల లోపు వయస్సుగల యువతి యువకులుకు సోలార్ రంగంలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రా ష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ సుదాకర్ రెడ్డి తెలిపారు. శిక్షణకు వెళ్లే విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు 2016 నుంచి 2022 లోపల బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులు అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 4 నెలలు ఉంటుందన్నారు. శిక్షణలో సోలార్ పివి మానిఫాక్షరింగ్ టెక్నీషియన్, సోలార్ పివి బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, రూఫ్‌టాప్ సోలార్ గ్రిడ్ ఇంజనీర్, సోలార్ ఫోటో వోల్టాయిక్ ఇంజనీర్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం రాజంపేటలోని ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ కాలేజిలో జరుగుతుందని వారు తెలిపారు.

రూ.5 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే మేడా IVలో

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్ పిఎస్.గిరీషా

అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీషా, సభాస్థలిని పరిశీలిస్తున్న కలెక్టర్, జేసి, ఉన్నతాధికారులు

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 25న అన్నమయ్యజిల్లా మదనపల్లెకు వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెకటర్ పిఎస్.గిరీషా అధికారులను ఆదేశించారు. శనివారం మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి మదనపల్లెకు రాకపై జిల్లా అధికారులతో జిల్లా కలెకటర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన నాలుగో విడత పథకం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. హెలిప్యాడ్‌నుంచి సిఎం వెళ్ళేదారిపొడవునా 100మీటర్లకు ఓ అధికారిని నియమించి ప్రజలనుంచి అర్జీలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెలిప్యాడ్లు, బారికేడ్లు, అగ్నిమాపక వాహనం ఏర్పాటు భద్రతాసౌకర్యం, పార్కింగ్, ప్రోటోకాల్, సేఫ్‌రూమ్ సౌకర్యం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, తాగునీటిసౌకర్యం కల్పన తదితర అన్ని రకాల ఏర్పాట్లు సక్రమంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే జనరేటర్‌చే విద్యుత్ సౌకర్యం కల ్పించాలన్నారు. సిఎం పర్యటనలో జెడ్‌ప్లస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. టీములుగా ఏర్పడి అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిఎం కాన్వాయ్ వెనుక సేఫ్‌రూము చికిత్స అవసరమైన మందులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పబ్లిక్‌టాయిలెట్స్‌ను సభాస్థలంలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్సీ తులసీ రఘురాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అందరం కలసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దామన్నారు. సభలో హాజరయ్యే విద్యార్థులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, జేసి తమీమ్‌అన్సారియా, తంబళ్ళపలె ఎమ్మెల్యే పెదిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆర్డీఓ ఎంఎస్.మురళి, చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మెన్ శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, ఏపి ఎండిసి ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, అడిషనల్ ఎస్‌పి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

సొంత జిల్లాలోనే వైఫల్యం జగన్‌కు అవమానం అనిపించలేదా?

కుప్ప కూలిన వ్యవస్థలతో ప్రజలకు కష్టాలు

నాదెండ్ల మనోహర్‌కు సమస్యలు ఏకరవు పెట్టిన వరదబాధితులు

రాజంపేట అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త

ఒక ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి 40 మంది మరణించి గ్రామాలు నామరూపాలు లేకుండా పోయి రైతులు సర్వస్వం కోల్పోయినా పట్టించుకోకపోవడం ముఖ్యమంత్రికి అవమానం అనిపించడంలేదా? వరద బాధిత గ్రామాల్లో పర్యటించినప్పుడు 3 నెలల్లో ఇళ్లు నిర్మించి తాళాలు చేతికిస్తామని చెప్పిన సిఎం యేడాదిలో ఒక్క ఇళ్లు కూడ పూర్తి చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు ఏమయ్యారు? ప్రజలకు ఏమి చేశారు? డ్వాక్రా రుణాలు, చనిపోయిన వారికి పరిహారం చెల్లించి చేతులు దులుపుకొంటే వరద గ్రామాల ప్రజలకు అన్నీ చేసినట్లా అని జనసేన రాష్ట్ర పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. ఇన్ని దారుణాలు సిఎం సొంత జిల్లాలోనే జరిగినా వ్యవస్థలు స్పందించలేదంటే కారణం వ్యవస్థలు కుప్పకూలిపోవడమేనని పేర్కొన్నారు. వ్యవస్థలు నిర్వీర్యం కావడం వల్లే ప్రజలకు ఈ దుర్గతి పట్టిందన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యామ్ కొట్టుకు పోయి సర్వస్వం కోల్పోయిన మందపల్లె, పులపత్తూరు గ్రామాలను ఆయన శనివారం పర్యటించారు. ప్రజలతో నేరుగా మాట్లాడారు. రైతుల కష్టాలను తెలుసుకున్నారు. ఒక్కో కార్డుకు 10 కిలోల బియ్యం, ఎర్రగడ్డలు, డ్వాక్రా రుణ మాఫీలు తప్ప ప్రభుత్వం తమకు ఏమి చేసిందని మహిళలు ప్రశ్నించారు. జగనన్న మంచి మనసున్న నాయకుడు అనుకున్నామని, ఇంత కఠిన మనసు ఉంటుందనుకోలేదని, తమ గ్రామాల్లో పర్యటించినప్పుడే సిఎం ఇస్తున్న హామీ చూసి తమ బతుకులు త్వరగానే మారుతాయని అనుకున్నామని, అంతా భ్రమగానే మిగిలిపోయిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఈ పరిస్థితుల్లోనైనా బతకగలుతున్నామంటే దాతల పుణ్యమే అన్నారు. దాతల రుణం తాము తీర్చుకోలేమన్నారు. ప్రభుత్వానికి కనీసం దాతలకున్న సహృదయం కూడ లేదని బాధితులు పేర్కొన్నారు. రైతులు ఇసుకమేటలు తొలగించుకొనేందుకు నిధులు మంజూరు చేస్తామని అడ్రస్సు లేరని పేర్కొన్నారు. నేటికి ఇసుకమేటలు తొలగించలేదన్నారు. పంట రుణాలు మాఫీ చేస్తామని చేయలేదన్నారు. అన్నీ విన్న తరువాత నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. యేడాది కావస్తున్నా హామీలను కనీసం కూడ నెరవేర్చకపోవడం సిగ్గు చేటు అన్నారు. బాధితుల పక్షాన త్వరలోనే కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడతామన్నారు. బాధితుల పక్షాన పోరాడుతామన్నారు. వరదల సమయంలో బాధితులకు జనసేన సైనికుడు నిర్విరామంగా కృషి చేశారని, భవిష్యత్తులో కూడ అదే పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు తాతంశెట్టి నాగేంద్ర, చెంగారి శివప్రసాద్, మర్రి రెడ్డిప్రసాద్, కొన్నేటి రమణ, కత్తి సుబ్బరాయుడు, బాల సాయి, రామా శ్రీనివాసులు, సయ్యద్ ముఖరం తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో రైతుల సమస్యలను అడిగి తెలుసుకొంటున్న నాదెండ్ల మనోహర్

రాష్ట్రష అభివృద్ధి కోసం 3 రాజధానులు

ఉప ముఖ్యమంత్రి అంజాద్, మేయర్ సురేష్

కడప కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త:

కర్నూలు పర్యటనలో విపక్ష నేత చంద్రబాబు మాట్లాడిన తీరు సరికాదని, ప్రజలు ఏమాత్రం సహించరని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, మేయర్ కె.సురేష్‌బాబులు అన్నారు. భవిష్యత్తులో చంద్రబాబు సీమలో అడుగు పెడితే ప్రజలు అడ్డుకుంటారన్నారు. శనివారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోబ్యాక్ బాబు అంటే ప్రతిపక్ష నేత చంద్రబాబు అంత కోపం ఎందుకు అని అన్నారు. టీడీపీ తీసుకున్న నిర్ణయాలతో రాయలసీమ ప్రాంత వాసులకు ఎంత కోపం రావాలని ప్రశ్నించారు. గతంలో రాజధాని పోగొట్టుకున్న కర్నూలు వవాసుల గోడు చంద్రబాబుకు పట్టదా అన్నారు. ప్రతిపక్ష నేత మాటలకు రాయలసీమ వాసులకు కడుపు రగులుతుందన్నారు. గతంలోలా రాష్ట్రం ముక్కలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మూడు ప్రాంతాల అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. విపక్ష నేత చంద్రబాబుకు 2024 కాదు 2019లోనే ఆఖరి ఎన్నికలు అయిపోయాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కడప వైసీపీ నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్పొరేటర్ షఫీ, నాయకులు బంగారు నాగయ్య యాదవ్, తోట కృష్ణ, మాస్టర్ అహ్మద్ పాల్గొన్నారు.

టీడీఆర్‌తో ఎన్నో అదనపు లాభాలు

నగర మేయర్ కె.సురేష్‌బాబు

కడప కార్పొరేషన్, నవంబరు 19, ప్రభాతవార్త:

నష్టపరిహారాన్ని నగదు రూపంలో రాకుండా ఇక ట్రాన్స్‌ఫర్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)ల రూపంలో జగన్ ప్రభుత్వం ఇస్తుందని కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు పేర్కొన్నారు. టీడీఆర్ తీసుకున్న వారికి నాలుగు వంతుల పరిహారం ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు. అందుకే టీడీఆర్‌ను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అందుకే కడప నగరంలో రోడ్ల విస్తరణ పనులను మొదలు పెట్టనున్నట్లు వెల్లడించారు. శనివారం కడప నగరపాలక సంస్థలోని తన చాంబర్‌లో కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, శిక్షణ కలెక్టర్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మేయర్ సురేష్‌బాబు మాట్లాడారు. కడప నగర సుందీకరణలో భాగంగా రోడ్ల విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్లు విస్తరణలో భాగంగా నష్టపోతున్న వారికి నగదు రూపంలో కాకుండా ట్రాన్స్‌ఫర్ డెవలప్‌మెంట్ రైట్స్‌లు ప్రభుత్వం ఇస్తుందని పేర్కొన్నారు. టీడీఆర్ అంటే నిర్మాణం హక్కుల బదిలీ అని చెప్పవచ్చన్నారు. ఈ విధానంలో భూములు, స్థలాలు, భవనాలు కోల్పోయిన వారికి నష్ట పరిహారంగా స్థానిక రిజిస్ట్రేషన్ ధరకు 4 రెట్లు అదనంగా ప్రయోజనాలు ప్రభుత్వం కలల్పిస్తుందన్నారు. స్థలం నష్టపోయిన వారికి నగరంలో ఎక్కడైనా మరో చోట స్థలం ఉంటే అనుమతి ఇచ్చిన దాని కన్నా అదనపు అంతస్థులు పైన నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. అమ్ముకునే వెసులుబాటు ఉందని కూడా పేర్కొన్నారు. టీడీఆర్‌లు తీసుకున్న వారికి ఎన్నో అదనపు లాభాలు ప్రభుత్వం ఇస్తోందని వివరించారు. అందుకే టీడీఆర్‌కు డిమాండ్ పెరిగిందన్నారు. టీడీఆర్‌కు అంగీకరించి హైకోర్టులో ఉన్న కేసును ఉపసంహరించుకున్న మదినా ఇంజినీరింగ్ కాలేజీ అధినేత సయ్యద్ మొహిద్దీన్ బుఖారియా, కుమారులను మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టరు, రాష్ట్ర నాయీ బ్రాహ్మణకార్పొరేషన్ ఛైర్మన్ యానాదయ్య, టౌన్ ప్లానింగ్ డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, టీపీబీఎస్ చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంట్లు విశ్వనాథరెడ్డి, శివకుమార్, వైసీపీ నాయకులు అప్జల్‌ఖాన్, మల్లికార్జున, మగ్బుల్‌బాషా, లక్ష్మయ్య, త్యాగరాజు, అజ్మతుల్లా పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

నందలూరు, నవంబరు 19 ప్రభాతవార్త

నందలూరు మండలం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సరిపోయే పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అందజేస్తున్నారని, వాటిని ప్రజల వద్దకు చేరవేసే బాధ్యత మండలంలోని అధికారులు, సచివాలయ సిబ్బంది పైనే ఉందని ఆయన అన్నారు. చాలావరకు అధికారులు ప్రజల సమస్యలపై స్పందించడంలేదని ఎవరైనా ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే అధికారులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు నిత్యం ప్రజల్లో ఉండాలని ఆయన అన్నారు. మండలంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయని, అన్నిశాఖల అధికారులు వారికి సంబంధించిన శాఖల్లో పనులు పురోగతి సాధించాలన్నారు. జగనన్న కాలనీలు అన్ని మండలాల్లో 50 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ మండలంలో స్థలాల సేకరణకే 3 సంవత్సరాలు పట్టిందని, హౌసింగ్‌కు సంబంధించిన అధికారులు త్వరితగతిన అర్హులైనవారికి వారి చెంతకు వెళ్లి ఇంటి నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలన్నారు. అలాగే విద్యాశాఖకు సంబంధించి మండల ఎంఇఒ స్కూళ్లకు సంబంధించి జగనన్న గోరుముద్ద విషయంలో లోపాలు జరుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వాటిపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకొని సమస్యలు ఉన్నచోట పరిష్కరించాల్సిన బాధ్యత ఎంఇఒదే అన్నారు.

మండల సమావేశానికి సర్పంచ్‌లు గైర్హాజరు

గ్రామాల్లోని సమస్యలు చెప్పేందుకు మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేసిన వేళ గ్రామ ప్రథమ పౌరులు(సర ్పంచ్‌లు) చాలామంది గైర్హాజరయ్యారు. గైర్హాజరైన సర్పంచ్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయి సమావేశంలో అధికారులు ఉన్నా కూడా గ్రామ సమాఖ్యలపై వచ్చి నోరు మెదపకపోవడంపై ఆయన మండిపడ్డారు. సమస్యలు ఉన్నప్పుడు అధికారులు, నాయకులు కలిసి చర్చించుకొంటే తప్ప సమస్యలు పరిష్కారం కావని, వీటిపై ఇప్పటికైనా ప్రభుత్వం అందించే అన్ని పథకాలకు నాయకులు, అధికారులు కలిసి సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, తహశిల్దారు ఉదయశంకర్‌రాజు, మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా

జగన్ ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, నవంబర్ 19 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళ లకు పెద్ద పీట వేసి సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 13 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎం. రామ లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో అరవింద నగర్ సచివాలయం-1 పరిధిలోని అర వింద నగర్, నిరంజన్ నగర్ , ప్రభుత్వ పాఠశాల వీధి లలోని పలు ప్రాం తాలలో పర్యటన. 62వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్య క్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో... ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 13 వ డివిజన్ కార్పొరేటర్ ఎం. రామ లక్ష్మణ్ రెడ్డి, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడానికి లక్ష్యం ఉండాలి

నిరంతరం విద్యార్థులు జ్ఞానం కోసం నిత్యాన్వేషన చేయాలి

కళాశాల కమిసనర్ పోలా భాస్కర్

కడప, నవంబర్ 19 ప్రభాతవార్త :

విద్యార్థులు నిరంతరం జ్ఞానం కోసం నిత్యాన్వేషన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఏ.పి. కాలేజీల కమి షనర్ పోల భాస్కర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి), రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో తొలిసారిగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏ.పి. కళాశాల కమిషనర్ పోలా భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో డిగ్రీ పట్టా అందుకోవడం మరపురాని అనుభూతి అని, ఇది మీ జీవితంలో తొలి అడుగు మాత్రమేనని జీవితంలో మీరు సాధించాల్సిన లక్ష్యాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ముఖ్యముగా క్రమ శిక్షణగా ఉండాలని, పెద్దవారిని గౌరవించాలని అన్నారు. విద్యాభ్యాసం లో గట్టి ప్రయత్నం ఉంచి లక్ష్యాన్ని అందుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు తన జీవితంలో ఎదురైన ఎన్నో సంక్లిష్టమైన దశల గురించి, ఎందరో ఆదర్శమైన వ్యక్తుల గురించి తెలిపారు. డిగ్రీ పట్టా అందుకోవడం ఒక దశ అయితే, ఈ పట్టా ద్వారా సమాజంలోకి వెళ్లి సమాజంలో గౌరవ హోదాలో బ్రతుకుతూ, సాటి మనుషులకు మన చేతనైనంత సహాయం చేస్తూ ఉన్నతమైన విలువలు కలిగిన మనిషిగా బ్రతకాలని పిలుపునిచ్చారు. యోగి వేమన యూనివర్సిటీ ఉప కులపతి డా. ఎం. సూర్య కళావతి మాట్లాడుతూ డిగ్రీ పట్టా అందుకొని బాహ్య ప్రపంచంలోకి వచ్చిన విద్యార్థులందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని అన్నారు. మీ డిగ్రీలు అలంకారంగా కాకుండా, ఆదర్శనీయంగా ఉండాలని, మీకూ, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడితేనే మీ డిగ్రీ పట్టాకి విలువ ఉంటుందని అన్నారు. అనంతరం 2020-21 , 2021-22 విద్యా సంవత్సరాలలో డిగ్రీ, పీజీ పూర్తి చేసుకున్న 55 మంది మెరిట్ విద్యార్థులకి బంగారు పతకాలు బహూకరించగా, మిగతా 250 మంది విద్యార్థులకి డిగ్రీ పట్టాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ విజయ రాఘవ ప్రసాద్, యుజిసి నామినీ ప్రొఫెసర్ కె. అనిల్ కుమార్ సింగ్, ఆర్జేడీ డా. డి.నాగలింగా రెడ్డి, సిపిడిసి మెంబర్లు కె. చిన్నప రెడ్డి, పి. వెంకట్రామి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
వార్త IVవ పేజీలో

మల్లయ్య కొండ పర్యాటక కేంద్రానికి గ్రీన్ సిగ్నల్

- రాష్ట్ర టూరిజం శాఖ ఎండీ కన్నబాబు

తంబళ్లపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త: తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండ ప్రముఖ పర్యాటక కేంద్రానికి అనువైన ప్రదేశమని రాష్ట్ర టూరిజం శాఖ ఎండీ కన్నబాబు ప్రకటించారు. శనివారం ఆయన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, టూరిజం శాఖ డైరెక్టర్లు భాస్కర్‌రెడ్డి, మల్‌రెడ్డిలు మల్లయ్యకొండను సందర్శించారు. తొలుత ఆలయంలో మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం గౌరమ్మ గుడిలో సైతం పూజలు నిర్వహించి సమీపంలోని గాలి బోడులు, ఈత కుప్పల కొండ, స్వామి వారి పుష్కరిణి, వీరన్న గెవి, నిచ్చెనగొండ ప్రాంతాల పరిశీలనతో పాటు కొండ మొత్తం కలియతిరిగారు. ఇంత ఎత్తులో శివాలయం ఏర్పడడం అద్భుతమని ఆలయాన్ని పునర్నిర్మాణంతో పాటు రోడ్డు, గెస్ట్‌హౌస్ నిర్మాణం, ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి కుటుంబం ఓ యజ్ఞమే చేసినట్లు కొనియాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మల్లయ్య కొండను హార్సిలీహిల్స్‌ను మించి ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రాంతం కర్ణాటకలోని బెంగళూరు దగ్గర కాబట్టి భవిష్యత్తులో మల్లయ్య కొండ టూరిజం శాఖకే వన్నె తెచ్చేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మల్లయ్యకొండ మరో శ్రీశైలం చేయడమే లక్ష్యమన్నారు. లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం మల్లయ్య కొండ శైవక్షేత్రాన్ని మరో శ్రీశైలం తరహాలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. కొండ అభివృద్ధికి వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తంబళ్లపల్లె ప్రజల ఆశీస్సులు, అభిమానులు, నాయకులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కొండ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య కొండ ఛైర్మన్ మల్‌రెడ్డి, తంబళ్లపల్లె సర్పంచ్ మైనుద్దీన్, ఈవో మునిరాజా, కొండకిట్ట, సీఆర్‌డీ విజయ్‌మోహన్, ఏఈ హరినాథ్, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

రాయచోటి.నవంబర్ 19 ప్రభాతవార్త

ప్రజలు సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ పి.వెంకటేశ్వర రెడ్డి ప్రజలను కోరారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళుల అధికమవుతున్నారని వారి నుంచి బయటపడటానికి సైబర్‌నేరాల నివారణ గురించి కొత్తగా ప్రవేశబెట్టిన ఇంటిగ్రేడెడ్ అంబుడ్స్మెన్ పద్ధతులు గురించి ఆయన అవగాహన కల్పించారు. ఆర్‌బిఐ ఆదేశాల మేరకు ఎస్‌బిఐ సౌజన్యంతో జిల్లా స్థాయి జ

మరుగుదొడ్ల దినోత్సవంపై అవగాహన

కేవి.పల్లె, నవంబరు 19 ప్రభాతవార్తః

మండల కేంద్రంలో శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం నుంచి కేవి. పల్లెకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్ మాట్లాడుతూ మరుగుదొడ్లు ఉపయోగించడంవల్ల ఆరోగ్యకంగా ఉంటా రన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. కార్య క్రమంలో ఎంఈఓ రెడ్డిబాషా, ఆదర్శ పాఠశాల విద్యార్థులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల సంఖ్యను పెంచాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ధర్నా

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త :

మదనపల్లె మున్సిపాలిటిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తడి, పొడిచెత్త ఏరివేత పేరుతో కార్మికులకు పనిభారాన్ని పెంచుతున్నారని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శనివారం ధర్నా నిర్వ హించారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారం కోసం కార్మికులతో కలిసి ధర్నా నిర్వహిస్తూ పట్టణం రోజు రోజుకు విస్తరణ చెందుతోందని పెరుగుతున్న జనాభాకు అను గుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలి పినా పట్టించుకోవడం లేదన్నారు. కరోనా సమయంలో రోజుకూలి కింద తీసుకొని కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని అన్నారు. వీరి సమస్యలు పరిష్కారం కాకపోతే డిసెంబర్ 1నుంచి పారిశుద్ధ్య పనులు చేయకుండా విధులకు బహిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి సురేష్‌కుమార్, ఏఐటియుసి జిల్లా పాధ్యక్షులు మస్తాన్, పట్టణ కార్యదర్శి వాసు, మదు, గోపాల్, శేఖర్, భాగ్యలక్ష్మి, ఉమారాణి, నాగరాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ

మదనపల్లెక్రైం, నవంబర్ 19 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలోని బసినికొండ మిని పాఠశాలలో అంగన్‌వాడీసెంటర్ కు భూమిపూజ జిల్లా విద్యాశాఖాధికారి రాఘవ రెడ్డి చేశారు. శనివారం ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అంగన్ వాడీ సెంటర్‌లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పన చేస్తున్నట్లు తెలిపారు. భూమిపూజ కార్యక్రమంలో డివైఈఓ క్రిష్ణప్ప, ఏఎల్ఎల్ఓ కరుణాకర్, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, పాఠశాల ప్రదానోపాధ్యాయులు నరసింహులు పాల్గొన్నారు.

వీసికే రాష్ట్ర మీడియా సెక్రటరీగా పీర్‌బాషా

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త :

విసికేపార్టీ రాష్ట్ర మీడియా వింగ్ సెక్రటరీగా మదనపల్లెకు చెందిన టిఎ.ఫీర్‌బాషా ను నియ మించడం జరిగింది. ఏపి రాష్ట్రశాఖ కార్యవర్గ సమావేశాలు రెండు రోజులుగా గుంటూరులో జరిగాయి. ఈ సమా వేశాల్లో ఏపి కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరి గింది. వీసికే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంటు సభ్యులు డాక్టర్ తిరుమావళవన్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. పీర్‌బాషా ప్రస్తుతం భార తీయ అంబేద్కర్ సేన ముస్లిం విభాగంలో కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సేవలను గుర్తించి రాష్ట్ర మీడియా సెక్రటరీగా బాధ్యతలు అప్పగించారు. బాస్ నాయకులు గిన్నెల మనోహర్‌రెడ్డి, అమీర్, సయ్యద్, రోషన్, గౌస్, మహమ్మద్, రెడ్డప్ప, తలారి క్రిష్ణ, జనార్ధన్, ప్రశాంత్, రాజేష్ హర్షం తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

మదనపల్లెక్రైం, నవంబర్ 19 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం సిటిఎంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అదికారి వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా శనివారం ఆయన ఆసుపత్రిలో జరుగు కార్యక్రమాలపై వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. ఫ్యామిలి ఫిజియన్ గురించి ఆరా తీశారు. క్రాస్‌రోడ్డులో జరుగుతున్న ఎల్‌సిడిసి కార్యక్రమాన్ని సందర్శించారు. ప్రైడే డ్రైడే కార్యక్రమాలపై ఆరోగ్య కార్యకర్తలకు దిశ నిర్దేశం ఇచ్చారు. నీరు నిల్వ ఉండకుండా కాలువల్లో చూసుకోవాలని లార్వాపై గురించి ఆరా తీశారు. వీరి వెంట సబ్‌యూనిట్ అధికారి గఫూర్, సూపర్‌వైజర్ దేవే ంద్ర, వైద్యాధికారులు సునిత, ఝాన్సీలుపాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పరిశోదనలు చేయాలి

కురబలకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :

ప్రపంచంలో రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని వాటికి అడ్డు కట్ట వేసేందుకు విద్యార్థులు సైబర్ నేరాలపై పరిశోదనలు చేయాలని ముఖ్య అతిథి సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఎ.తులసి రామన్ అన్నారు. శనివారం మిట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటి విభాగం వారు సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో సైబర్ నేరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్త పరిచారు. వాటికి సాఫ్ట్‌వేర్ డెవల పర్స్ పరిష్కార మార్గాలు కనుగొని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. కంప్యూ టర్‌పై దాడిచేయడం, కంప్యూటర్‌చే టెక్నాలజి ఉపయోగించి దాడిచేయడం రెండు చట్టవిరుద్ధాలే అన్నారు. వీటికి అడ్డుకట్టు వేసేందుకు నూతన టెక్నాలజి తయారుచేసి సాఫ్ట్ వేరులకు సెక్యూరిటి అందించాలని ఆయన విద్యార్థులను కోరారు. సదస్సులో ప్రొపెసర్ చక్రవర్తి, విభాగాదిపతి శ్రీదేవి, కోఆర్డినేటర్ నవీన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

కురబలకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :

విద్యార్థులు పోటీతత్వం అలవర్చు కోవాలని కురబలకోట సర్పంచ్ సుక్కా సుజాత అన్నారు. 55వ గ్రంధాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్తానిక గ్రంధాలయంలో నిర్వహించారు. ఈ వారోత్సవాలను పురష్కరించుకొని కురబలకోట హైస్కూల్ విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రసంశా పత్రా లు అందజేశారు. విద్యార్థులు సెలవుల్లో గ్రంధాలయాలకు విచ్చేసి పత్రికలు, కథలు, నవలలు చదవడం అలవాటు చేసు కోవాలని సర్పంచ్ హితవుపలికారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శేషగిరి కుమార్, ఉపాధ్యాయులు రామక్రిష్ణ, ప్రసాద్, గ్రంధాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిసిరోడ్లు మంజూరు

రామసముద్రం, నవంబర్ 19 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం చెంబ కూరు గ్రామ పంచాయితీ పాతూరు, హరిజన వాడకు సిసిరోడ్లు మంజూరు చేసినట్లు స్తానిక సర్పంచ్ జికె.చంద్ర తెలి పారు. ఈసందర్భంగా స్తానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ సిసిరోడ్లు ఎన్నో ఏళ్ళ కల నెరవేరిందని సిసిరోడ్లు మంజూరుకు సహకరించిన ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాజు, ఎంపిటిసి రాజన్న, షషీర్, అలీ, రాజేష్, చంద్ర, వార్డుమెంబర్లు వెంకటరమణ పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయ్ జయంతి వేడుకలు

కలికిరి, నవంబర్ 19 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీనివాస కళాశాలలో శనివారం వైఎస్ఆర్ సిపి విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు నరేష్ ఆధ్వర్యంలో ఝాన్సీలక్ష్మీబాయ్ జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆమె చిత్ర పటా న్ని పెట్టి పూజలు నిర్వహించి, కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు నరేష్ మాట్లాడుతూ 1857లో ఆంగ్లేయుల పరిపాలన లో వ్యతిరేకంగా వారిపై తిరుగుబాటు చేసి స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిన వీరవనిత జాన్సీలక్ష్మిబాయ్ అని పేర్కొన్నారు. విద్యార్థులు ఈమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఏఓ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిపిని అభినందించిన ఎమ్మెల్సీ

మదనపల్లె, నవంబర్ 19 ప్రభాతవార్త :

కురబలకోట(అంగళ్ళు) ఎంపిపి బి.దస్తగిరి సాబ్‌ను ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాల సమ న్వయకర్త ఎమ్మెల్సీ తులసి రఘురాం అభినందించారు. శనివారం ముఖ్యమంత్రి సభా ప్రాంగణ ఏర్పాట్లును పరిశీలించడానికి విచ్చేసిన తులసి రఘురాంను తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దస్తగిరిసాబ్‌ను రఘురాంకు పరిచయం చేశారు. ఎంపిపి ప్రజాసమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిపట్ల ఆయనను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీషా, జిల్లా ఎస్పి హర్ష వర్ధన్‌రాజు, ఆర్డీఓ ఎంఎస్.మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరించిన అశోక్‌రెడ్డి

పెండ్లిమర్రి, నవంబరు 19, ప్రభాతవార్త:

కడప రూరల్ సీఐగా కె.అశోక్‌రెడ్డి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో చిన్నచౌకు పోలీసుస్టేషన్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలో వివిధ పోలీసుస్టేషన్లలో సీఐగా విధు లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పట్ల తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా పోటీలు

పెండ్లిమర్రి, నవంబరు 19, ప్రభాతవార్త:

55వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల ముగింపు సందర్భంగా శనివారం ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, 30 మంది విద్యార్థులు, గ్రంథాలయ అధికారి మల్లేష్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

దువ్వూరు, నవంబరు 19, ప్రభాతవార్త:

ప్రజలకు, విద్యార్థులకు గ్రంథా లయాలు ఆధునిక దేవాలయాల వంటివని దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూలు హెచ్ఎం వీరయ్య అన్నారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం, వ్యాసరచన, ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలలో విద్యార్థులకు, నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలు ఉన్నాయని వీటిని వినియోగించుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు మాట్లా డుతూ వారం రోజుల పాటు జరిగిన వారోత్సవాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారన్నారు.

తలకు పూసుకొనే రంగు సేవించి వివాహిత ఆత్మహత్య

కడప క్రైం, నవంబరు 19, ప్రభాతవార్త:

కడప నగరం రవీంద్రనగర్‌కు చెందిన వివాహిత శుక్రవారం తలకు పూసుకునే రంగు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు కడప తాలూకా ఎస్సై రామకృష్ణ తెలి పారు. ఎస్సై వివరాల మేరకు రవీంద్ర నగర్ చెందిన షేక్ కదిరా (45) కడపకు చెందిన మొహిద్దీన్ బాషాతో 28 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని వీరికి కుమార్తె కలదని తెలిపారు. గత కొంత కాలంగా కదిరా కడుపు నొప్పితో తీవ్రంగా బాధపడుతుందని నొప్పి తగ్గక పోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో తలకు పూసుకునే రంగు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలి పారు. 108లో చికిత్స నిమిత్తం రిమ్స్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తర లించి మృతురాలి బందువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రిమ్స్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కేసీ రాజు

కడప క్రైం, నవంబరు 19, ప్రభాతవార్త:

కడప నగరం రిమ్స్ పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా కేసీ రాజు శనివారం బాధ్య తలు స్వీకరించారు. 2019 బ్యాచ్‌కు చెందిన ఆయన పీఎస్ఐగా పలు పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహించారు. మొదటి పోస్టింగ్ దువ్వూరు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహించారు. బదిలీపై కడప రిమ్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రజా సమస్యల పరి ష్కారానికి ప్రాధాన్యత కలల్పిస్తానన్నారు.

ముఖ్య సలహాదారుగా లక్ష్మణ్ ఎంపిక హర్షాదాయకం

ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

ఏపీఎండీసీ మంగంపేట వర్కర్స్ యూనియన్ ముఖ్య సలహాదారునిగా మాజీ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లక్ష్మణ్ ఎంపిక కావడం హర్షాదాయకమని ఏపీ ఎండీసీ మంగంపేట రిహాబిలిటేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తల్లెం వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కర్ యూనియన్ ముఖ్య సలహాదారులుగా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లక్ష్మణ్‌ను నియమించుకోవడం ఎంతో సుభపరిణామ మని అధ్యక్షులు సగినాల సుబ్రమణ్యం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భూములు కోర్టులో ఉన్నా సీసీ రోడ్ల నిర్మాణ పనులు

ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 666/2 హై కోర్టులో ఉన్నా ఆ భూముల్లో కొందరు వైసీపీ నాయకులు యథేచ్ఛగా సీసీ రోడ్డు నిర్మానం పనులు చేపడుతున్నారని బాధితులు గడ్డం చెంగల్‌రాజు, గడ్డం సుబ్బనరసరాజులు తెలిపారు. మా భూములు అన్ని విధాలా హైకోర్టులో పిటీషన్ వేసి జిల్లా కలెక్టర్, ఆర్డీవో అధికారులకు తెలిపినా మాకు ఏమాత్రం న్యాయం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి అన్ని విధాలా న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

ఎంబీఏ ఫలితాలలో శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రభంజనం

రాయచోటి.నవంబర్ 19 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఏ 2వ సంవత్సరం ఫలితాలలో విద్యార్థిని విద్యా ర్థులు 100 శాతం ఫలితాలు సాధించి ప్రభం జనం సృష్టించారు. శనివారం యూనివర్షిటి స్థాయిలో ఫలితాల సాధనలో అగ్రగా మిగా తమ కళాశాల నిలిచిందని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎస్.ఆస్మా (88 శాతం) మొదటి ర్యాంక్, ఎస్.తులసి (87.5 శాతం) రెండవ ర్యాంక్, ఎస్.సిమ్రాన్ (87 శాతం) మూడవ ర్యాంక్ సాధించి తమ కళాశాలకు పేరు తెచ్చారన్నారు. ప్రతిభకనబరిచిన విద్యా ర్థిని విద్యార్థులకు మరియు ఫలితాల సాధనలో భాగమైన అద్యాపకులను అభినందిస్తూ ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌళిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్తి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేయాలని క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, ఎంబిఏ విభాగా ధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ వివిధ విభాగాధిపతులు మరియు అద్యాపకులు విద్యార్థులను అభినందించారు.

లక్ష్మీనరసింహునికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం.నవంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లా వాండ్లపల్లె సమీపంలో మాండవ్యనది ఒడ్డున వెలసిన మహిమాన్యుతుడు మండెం రాయుడుగా పిలుచుకునే లక్ష్మీనరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ పూజల్లో స్థానిక వాసులే కాక వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని స్వామివారికి అభిషేకాలు చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలం దరిని చల్లగా చూడు స్వామి అంటూ మొక్కుకున్నారు. అలాగే భక్తులుకు పూజారి ప్రసాదాలు పంచిపెట్టారు.

చెకుముకి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు

పెద్దతిప్ప సముద్రం,నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పిటిఎం లోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు బి కొత్త కోట విద్యార్థులకు మండల స్థాయిలో కామిటేషన్ బి కొత్తకోట ఎం ఈఓ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో చెకుముకి నిర్వాహకులు మనోహర్ నిర్వ హించారు. అనంతరం చకుముక పోటీల్లో అధిక శాతం మార్కులు సాధించి మొదటి స్థానం పిటిఎం ఆదర్శ పాఠశాలకు చెందిన జె.విష్ణుకుమార్, ఎస్. అమర్ కిరణే. ఎస్.శ్రీలక్ష్మి. జి భాగ్యశ్రీ అనే విద్యార్థులు గెలుపొందారు ఎ మ్మార్సీ కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక పై శనివారం గెలుపొందిన విద్యా ర్థులకు సీల్డ్ మెడల్స్. సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. పిటీఎంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు పోటీల్లో విజేతలుగా నిలిచినందుకు స్థానిక ఎంఈఓ నారాయణ. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివ కుమారి. ఉపాధ్యాయుల బృందం గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఇందిరమ్మ కాలనీలో భక్తి శ్రద్ధలతో కంకుమార్చన పూజ

మైదుకూరు.నవంబర్ 19 ప్రభాతవార్త

మైదుకూరు మునిసిపాలిటీ పరిధి లోని ఇందిరమ్మ కాలనీలో సమరసతా సేవా ఫౌండేషన్ ఆ ధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన పూజ శని వారం నిర్వహించారు. శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ దేవిశెట్టి సుబ్రమ ణ్యం, అర్చక స్వామి ఎం. వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్ ములపాకు భాస్కర్ రెడ్డి, మునిసిపాలిటీ కన్వీనర్ ఎం. వీరారెడ్డి, గాలితొట్టి వెంకటేశ్వర్లు, ములపాకు నాగేశ్వర రెడ్డి, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

బద్వేలు రూరల్, నవంబరు 19 ప్రభాతవార్త :

పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలోని వృద్ధులకు సేవ చేయడానికి అన్నదాన కార్యక్రమం కొరకు ముందుకొస్తున్న దాతలకు మానవ సేవే మాధవ సేవ అంటూ ప్రతి ఒక్క దాత తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ పేర్కొన్నారు. తెలుగు గంగ కాలనీలో ఉన్న ఆనంద నిల యం నిరాశ్రయుల ఆశ్రమం నందు కీ॥శే॥ యర్రబెల్లి చెన్నయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు యర్రబెల్లి చెన్నకేశవయ్య, యానదయ్యల ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు రుచికరమైన విందు భోజనం ఏర్పాటుచేసి, స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు. అదే విధంగా ఆశ్రమ అవసర నిమిత్తం 10 కుర్చీలను యర్రబెల్లి చెన్న య్య జ్ఞాపకార్థం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ, మల్లేశ్వరమ్మ, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రంలో సుపరిపాలన - ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త :

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కుల, మతాలకు, పార్టీలకు అతీ తంగా సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకే చేరే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను వాలంటీర్ల ద్వారా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరం ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాక మళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజాభిమానం పొందిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి పేరు పొందారన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణా రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయి కృష్ణ, గోపాలస్వామి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షు లు కె.వి.సుబ్బారావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వార్డు ఇన్‌ఛార్జ్ బోయలకుంట్ల ఖాజావల్లి, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వ ర్లు, గానుగపెంట రమేష్ బాబు, యా దాళ్ళ కృష్ణమూర్తి, యల్లనూరు రమణ, పబ్బతి సత్యనారాయణ, హజరత్, పుల్ల య్య, యల్లనూరు వెంకట రమణ, బైసాని శ్రీకాంత్, మునగా చలమయ్య, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, షరీఫ్, పంగా చెన్నకృష్ణారెడ్డి, చిన్ని సురేష్ బాబు, జొన్నలగడ్డ సుధాకర్, శ్రీధర్, బచ్చు సురేష్ బాబు, శ్రీనివాసులు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపలీ హెడ్మాస్టర్లకు అధికారాలు కల్పించడంపై హర్షం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్రంలోని మునిసిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న హెడ్మాష్టర్లకు జీతభత్యాలు మరియు ఇతర అలవెన్సులు బిల్లులు క్లెయిమ్ చేసుకునేందుకు డ్రాయింగు అండ్ డిస్బర్స్మెంట్ ఆఫీసర్స్ పవర్స్ కలిపిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక ఎపి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,ఎపి యంటియఫ్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రఫీయుద్దీన్ , నాయకులు రామచంద్ర ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. గత కొన్ని సంవ త్సరాలుగా మేం డిమాండు చేస్తున్న మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యా యులకు కూడా పురపాలక విద్యాధికారిని నియమించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

ఒంటిమిట్ట, నవంబర్19, ప్రభాతవార్త:

విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న సర్ప ంచ్

55 జాతీయ గ్రందాలయ వారోత్సవాలలో బాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఆందజేశారు. శనివారం కొత్త మాదవరంలోని ఉన్నత పాఠశాల లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 17వ తేదీ నుంచి విద్యార్థులు చిత్ర లేఖనం , వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీలలో ప్రదమ బహుమతిని సాయిలీలా, ద్వితీయ బహుమతిని జయశ్రీ తృతీయ బహుమతిని దీపికా సాదిం చారు.వక్తృత్వపోటీలలో ఆరతి,జాహ్నవి, నిఖలశ్రీ, చిత్రలేఖనంలో హారికా రెడ్డి, పద్మప్ర

ప్రభుత్వం ఎంఆర్సీ వ్యవస్థను పటిష్టం చేయాలి: ఎమ్మెల్సీ

తంబళ్లపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఎమ్మార్సీ వ్యవస్థను పటిష్టం చేస్తే విద్యా వ్యవస్థ గాడిలో పడు తుందని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్ర మణ్యం అభిప్రాయం వ్యక్తం చేశారు. శని వారం ఆయన తంబళ్లపల్లె మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల్లోని సమస్య లు, విద్యా విధానం, నాడు నేడు పనుల నిర్వహణ మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ మండలం లో నాడునేడు పనులతో పాఠశాలలు అభివృద్ధి చెందాయని కొన్ని చోట్ల ఉపాధ్యా యుల సమస్య కానవచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో 12600 సింగిల్ టీచర్ పాఠవాలలు ఉన్నాయని, ఉపాధ్యాయ భర్తీకి డీఎస్సీ విడుదల చేయాల్సి ఉంద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ చేపట్టకపోతే విద్యా ప్రమా ణాలు తగ్గి ప్రైవేటు పాఠశాలలు పైరవీలు చేస్తాయని చెప్పుకొచ్చారు. చెప్పు కొచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం సింగిల్ టీచర్ పాఠశాలల్లో అదనపు టీచర్ల నియామకంతో పాటు ఎంఆర్సీ వ్యవస్థను బలో పేతం చేయాల్సి ఉందన్నారు. ఆయన వెంట ఎంఈవో త్యాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పోటీ విజేతలకు బహుమతులు

తంబళ్లపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రంలోని యూపీ స్కూల్లో గ్రంథాలయ వారోత్సవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో త్యాగరాజు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఆంజనేయులు బహుమతులు అంద జేశారు. శనివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక శ్రీసాయి స్కూల్లో ముగ్గుల పోటీలు, నీతికథలు, క్విజ్ పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టి ఫికెట్లు పంపిణీ చేశారు. వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జిలానీబాషా, ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, సాయిస్కూల్ హెడ్మా స్టర్ విజయ్, యూపీ స్కూలు హెడ్మాస్టర్ మొగిలి ఈశ్వరయ్య, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం

వాల్మీకిపురం,నవంబర్ 19 :ప్రభాతవార్త

మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆర్‌బికె చైర్మెన్ నీళ్ల భాస్కర్ అందజేశారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. మొదటి స్థానంలో మహేశ్వరి,భానుప్రియ,రుబీనా విద్యార్థులు జిల్లా పరిషత్ హైస్కూల్ కొత్తమం చూరు,రెండవ స్థానంలో ఆదర్శ, సమీర, దమరేష్‌లు పివిసి హైస్కూల్ విద్యా ర్థులు విజేతలుగా నిలిచారు. వీరికి డిసెంబర్ 10,11వ తేదీలలో జిల్లా పోటీలలో పాల్గొంటారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు అమరనాథ రెడ్డి,ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

చలో పార్లమెంటు మార్చ్ కరపత్రాలు విడుదల

పీలేరు, నవంబరు 19 ప్రభాతవార్తః

అఖిల భారత సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ఛలో పార్లమెంటు మార్చ్ కరపత్రాలను జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు టీఎల్ వెంకటేష్, జక్కల వెంక టేష్‌లు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడి యువతకు అనేక వాగ్దానాలు చేశారని అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తిగా విస్మరించారన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యో గాలపై శ్వేతపత్రం విడుదల చేసి భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విభజన హామీలు విద్య, వైద్య సంస్థలకు అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండుచేశారు.

విద్యార్థులకు చెకుముకి పోటీ పరీక్షలు

వాల్మీకిపురం రూరల్ నవంబరు 19 ప్రభాతవార్తః

వాల్మీకిపురంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు చెకు ముకి పోటీ పరీక్షలు నిర్వహించారు. స్థాని క పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈపరీక్షలకు మండలం లోని 7 పాఠశాలలకు చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఈపోటీ పరీక్షలలో మండలంలోని కొత్త మంచూరు పాఠశాలకు చెందిన మహేశ్వరి భాను ప్రియ, రుబీనా ప్రథమ బహుమతి విజేతలగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ పీవీసీకి చెంది న ఆదర్శ్, సమీర్, దమరేష్ ద్వితీయ బహుమతులు గెలుపొందారు. స్థానిక ఆర్‌బీకే చైర్మన్ నీళ్ళభాస్కర్, సీల్డు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందిం చారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్, పాఠశాల హెచ్ ఎం అమరనాథరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలతోనే యువతకు విజ్ఞానం : ఎస్ఐ

వాల్మీకిపురంరూరల్,నవంబరు 19 ప్రభాతవార్తః

పుస్తకాలు చదవడం ద్వారా యువత కు విజ్ఞానం పెంపొందుతుందని ఎస్సై బిందు మాధవి అన్నారు. శనివారం స్థాని క గ్రంథాయలంలో జాతీయ గ్రంథాల య వారోత్సవాలు పురస్కరించుకుని ముఖ్య అతిధిగా ఆమె పాల్గొని మాట్లా డుతూ గ్రంథాలయం ఆధ్వర్యంలోఇటీవల నిర్వహించిన వివిధ రకాల పోటీ పరీక్షలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాల తో పాటు బహుమతులను అందించారు. అనంతరం గ్రంథాలయ అధికారి రమా పతి, ఎంఈఓ వెంకటరత్నంలు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నవయస్సు నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. కార్యకక్రమంలో ఉపా ధ్యా యులు శ్రీదేవి, లక్ష్మీదవమ్మ, కురబలకోట గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

మైనారిటీ ఆడబిడ్డలను చదివించాలి

స్టేట్ మైనారిటీ కమిషన్‌చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్

పీలేరు, నవంబరు 19ప్రభాతవార్తః

మైనారిటీ తల్లిదండ్రులు ఆడబిడ్డలను చదివించాలని స్టేట్ మైనారిటీ కమిషన్‌చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ మినరల్స్ కార్పోరేషన్ చైర్మన్ షమీమ్ అస్లాంలు అన్నారు. శనివారం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర యంలో విద్యార్తులకు ప్రతిభ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, విదా య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి దేశానికిఆదర్వంగా నిలిచారని అన్నారు. గోరుముద్ద దగ్గర నుంచి వసతిదీవెన వరకు విద్యార్తులకు ఉన్నత విద్య అభ్యసించడానికి జగనన్న ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉందని తెలిపారు. పాఠశాల ప్రాంతంలో గుట్టలు ప్రహరీకి అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగిం చడానికి తగిని నిధులు మంజూరు చేసి సహకరించాలని పాఠశాల హెచ్ఎం డాక్టర ఇక్బాల్‌ను కోరగా ప్రజా ప్రతినిధులతో మాట్లాడి నిధులు మంజూరు విషయమై చర్చించి సహకరిస్తానని అన్నారు. అనంతరం ప్రతిభ పోటీలలో విజేతలైన విద్యార్తులు బహుమతులు ప్రధానం చేసి సన్మానించారు. ఈకార్యకక్రమంలో హ్యూమానిటీ సంక్షేమ సంస్థ ఫౌండర్ అబ్దుల్ ఖదీర్, సాదిక్, ఉపాధ్యాయులు విద్యార్తులు పాల్గొన్నారు.

ఆర్‌టిపిపిలో కార్మికుల నిరసన

ఎర్రగుంట్ల, నవంబర్ 19, ప్రభాతవార్త

జీవో నెంబర్ 163కి వ్యతిరేకంగా ఆర్టిపిపి రీజనల్ జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఎంట్రీ గేట్ వద్ద ఆందోళనకు దిగారు. వీరి ఆందోళనకు మద్దతుగా రాయలసీమ విమోచన సమితి అధ్యక్షుడు కుంచెం వెంకటసుబ్బారెడ్డి, ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎంతో శ్రమకు ఓర్చి, చాలీచాలని జీతాలతో కాంట్రాక్ట్ కార్మికులు వారి జీవితాలు నెట్టుకొస్తున్నారని కానీ ప్రభుత్వం జీవో నెంబర్ 163 ద్వారా నెల్లూరు నుండి కి పెర్మనెంట్ ఉద్యోగులను పంపడం ద్వారా ఇక్కడి కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట కొట్టడమేనని కావున వెంటనే జీవో నెంబర్ 163 ని వెనక్కి తీసుకొని ఇక్కడి కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి

మండలమీట్‌లో మండలాధ్యక్షుడు ప్రదీప్‌కుమార్

ముద్దనూరు నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం గా, అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికా రులు, కృషి చేయాలని ముద్దనూరు మండ లాధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ముద్దనూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది.ముద్దనూరు మండ లాధ్యక్షుడు ప్రదీప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ మండల సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కా రానికి సత్వర చర్యలను తీసుకోవాలన్నారు. ముద్దనూరు మండల వైస్ ఎంపీపీలు రేణుక, పుష్పలత హాజరైన ఈ కార్య క్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి ముద్దనూరు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముద్దనూరు తాసిల్దార్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు విచ్చేసి తమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను సభ ముందు చదివి వినిపిం చారు. ముద్దనూరు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ హుస్సేన్ ముద్దనూరుకు మంజూరైన పనులను తెలిపారు నీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని తెలిపారు. తాగు నీటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఆరోగ్యం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, వ్యవసా యం, విద్యా, వెలుగు, ఐసిడిఎస్, ఉపాధి హామీ, ఆర్ అండ్ బి, శాఖలకు చెందిన అధికారులు జరుగుతున్న పనులను తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఖదీర్ భాష,ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

ఎర్రగుంట్ల నవంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మునిసిపల్ మరియు శానిటేషన్ కార్మికులకు యూనిఫారం, అప్రాన్స్, గ్లౌజులు, మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పగిడాల జగన్నాథం మాట్లాడుతూ శానిటేషన్ మరియు మున్సిపల్ కార్మికుల పట్ల తాము ఎంతో జాగ్రత్త వహిస్తున్నట్టు, వారి ఆరో గ్యానికి తాము పెద్ద పీట వేస్తున్నామని,కార్మికులు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, చెత్త సేకరణకు వెళ్లినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరువేరు గా సమీకరించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్‌తో పాటు ఆర్వో గంగిరెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మంచి ప్రయోజనాలు

బి. కొత్తకోట నవంబర్ 17, ప్రభాతవార్త

పుస్తక పఠనం ద్వారా మంచి ప్రయోజ నాలు ఉన్నాయని ఎంఇఓ రెడ్డిశేఖర్, సింగిల్ విండో ప్రెసిడెంట్ తిరుమల అమర్‌నాథ్ తెలిపారు. 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభ శనివారం స్థానిక గ్రంథాలయంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కొని జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని కోరారు. వారోత్సవాల సందర్భంగా నిర్వ హించిన వ్యాస రచన, వక్తృత్వ, ఫిజ్, పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహు మతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అధికారి తులసి నాయక్, జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువ నేశ్వరి, బి.కొత్త కోట మాజీ ఉపసర్పంచ్ మాలిక్, వైసిపి నాయకులు, నక్కా మహేష్, ఫయాజ్, సలీం, నగినా, పాల్గొన్నారు.

అతిథి భవనాలు తనిఖీ చేసిన ఎపి టూరిజం ఇడి గోవిందరావ్

బి.కొత్తకోట, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రముఖపర్యాటకకేంద్రమైన హార్సిలీ హిల్స్ లోని టూరిజం అతిథి భవనాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ (ఈడి) గోవిందరావ్ తనిఖీ చేశా రు. శనివారం సాయంత్రం ఆయన హార్స లీహిల్స్ కు విచ్చేశారు. హార్సలీహిల్స్ లోని పర్యాటకశాఖ అతిధి భవనాలను, బార్ అండ్ రెస్టారెంట్‌ను, సిమ్మింగ్ పూల్, గార్డెన్స్‌ను, పార్కులను పరిశీలించారు. హార్సిలీహిల్స్‌కు అధిక భాగం పర్యాటకులు ఏ ఏ ప్రాంతాల నుండి అధికంగా వస్తు న్నారు అని అరా తీశారు. ఆదాయం పెంపుకు ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టాలి, పర్యాటకులను మరింతగా ఆకట్టుకోవడానికి ఇంకా ఎలాంటి సౌకర్యాలు సమకూ ర్చాలి అంశాలపై హార్సిలీహిల్స్ టూరిజం మేనేజర్ సాల్విన్ రెడ్డితో చర్చించారు.

క్రమశిక్షణకు మారుపేరు గ్రంథాలయం : సిఐ

పీలేరు, నవంబరు 19ప్రభాతవార్తః

55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా పీలేరు గ్రంథాలయ అది కారి విజయకుమార్ ఆధ్వర ంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాలలో ముఖ్య అతి థిగా పాల్గన్న సీఐ మోహన్‌రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాలికల ఆపద సమ యాలలో తనను తాను రక్షించు కోవడానికి ఏవిధంగా ముందుకు ధైర్యంగా ఉండాలి సమస్యను ఎలా ఎదుర్కొని సమాజంలో ఎలా ముందడుగు వేయాలనేది నేర్చుకోవడానికి గ్రంథా లయమేనని సీఐ అన్నారు. జడ్పీకోఆప్షన్ సభ్యులు షఫీ మాట్లాడుతూ స్త్రీసాధికారత సాధించడానికి సమాజంలో ముందడుగు వేయడానికి గ్రంథాలయాలు తోబుట్టవని స్త్రీ అన్ని రంగాలలో రాణించడానికి గ్రంథాలయాలు పుట్టినిల్లుగా వర్ణించుకోవచ్చని గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు అని కూడా ఆయన అన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందనే విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యకక్రమంలో బాలికల హైస్కూల్ హెచ్ఎం విద్యా ర్థులు ఉపాధ్యాయులు, గ్రంథాలయ అధికారి విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

జమ్మలమడుగు, నవంబరు 19, ప్రభాతవార్త:

ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా నడు స్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠ శాలలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఓబు లేసు అన్నారు. జిల్లా వవ్యాప్తంగా కార్పరేట్, ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు తుం గలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి జలగల్లా ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన జమ్మల మడుగు రెవెన్యూ డివిజనల్ ఏఓ అక్బర్‌బాషాకు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు, వసతులు లేకున్నా వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా అలాంటి స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఎస్‌యూ నాయకులు జయ చంద్ర, ఓబయ్య, రవిచంద్ర పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకు అనుగుణంగా గాంధీపార్క్ అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 19, ప్రభాతవార్త

పెద్దలకు పిల్లలకు అవసరాలకు అను గుణంగా అన్ని ఏర్పాట్లతో రెండు కోట్ల 57 లక్షలతో గాంధీ పార్క్‌ను అభివృద్ధి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులో తెస్తు న్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ఆయన గాంధీ పార్క్ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు పెద్ద లకు వ్యాయామం ధ్యానం చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విశ్రాంతి తీసు కునే ప్రజలకు చెట్లను పెంచి చెట్ల క్రింద కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు పార్కులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అండర్ గ్రౌండ్ విద్యుత్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మున్సిపల్ అధికారుల అంచనా మేరకు 2023 ఫిబ్ర వరిలో పార్కు పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబుల రెడ్డి పాతకోట ముని వంశీధర్ రెడ్డి వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 19, ప్రభాతవార్త:

జే ఎన్ టీ యూ ఏ నవంబరు 2022లో ఎంబీఏ ఆర్థిక సంవ త్సరం 4వ సెమి స్టర్ పరీక్ష ఫలితాల్లో సాయి రాజేవ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీ, ఎంబీఏ విద్యార్థులు జి.కీర్తన 87.85శాతం, హరికృష్ణ, జయ చంద్ర 84.77శాతం, శారదాదేవి 84.46శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లను దక్కించుకున్నారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ రెడ్డి, ఎంబీఏ హెచ్ఓడీ షబానాబీ, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి అభినందించారు.

డిప్యూటీ మేయర్-2 పాదయాత్రకు సంఘీభావం

కడప ఏడురోడ్లు, నవంబరు 19, ప్రభాతవార్త:

గోవిందుని మాల ధరించి శనివారం తిరుపతికి పాదయాత్రతో వెళ్తున్న డిప్యూ టీ మేయర్-2 నిత్యానందరెడ్డికి సంఘీ భావంగా ముస్లిం కార్పొరేటర్లు తెలు పు తూ కడప నగరం శివార్ల వరకు తోడుగా పాదయాత్ర చేసి 33, 34, 35 డివిజన్ల ముస్లిం కార్పొరేటర్లు గౌస్‌బాషా, అలీ అక్బర్, షంషీర్‌లు వీడ్కోలు పలికి సాగ నంపారు. కార్యక్రమంలో తెలుగు పులి మహిళా అధ్యక్షురాలు వెంకట సుబ్బ మ్మ, వైసీపీ నాయకులు గరుడాద్రి, మనోజ్, గోవింద స్వాములు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆదర్శ మహిళ : కాంగ్రెస్

కడప ఏడురోడ్లు, నవంబరు 19, ప్రభాతవార్త:

భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా శ్రేణులు జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వ ర్యం లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఓల్డ్ రిమ్స్ వద్ద గల ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు పీసీసీ డెలికేట్ బండి జకరయ్యలు మాట్లాడారు. భారత రత్న ఇందిరా గాంధీ పేద బడుగు బల హీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. గరీబ్ హటావో నినాదంతో పేదరి కాన్ని పారద్రోలాలని ప్రయత్నాలు చేశారన్నారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ బండి జకరయ్య, తిరుమలేష్, జిల్లా మహిళా అధ్యక్షులు శ్యామలా దేవి, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, బీసీ సెల్ జిల్లా ఛైర్మన్ చిన్న కుళా యప్ప, బీసీ రాష్ట్ర రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మైనార్టీ నగర అధ్యక్షుడు ఆసీఫ్‌ఖాన్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, బీసీ నగర అధ్యక్షుడు వేణు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, జిల్లా కార్యదర్శి సాదిక్ అలీ, బీసీ నేతలు ఎరికలయ్య, ప్రసాద్, సూర్యుడు, అరుణ, అలెక్స్, సురేష్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

జమ్మలమడుగు, నవంబరు 19, ప్రభాతవార్త:

కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పెద్దముడియం మండలంలోని పెద్ద పసు పుల గ్రామంలో జగనన్న లేఅవుట్లపై మండల ప్రత్యేక అధికారి ఎ.వెంకటే శ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో లబ్ధిదారులు జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా లబ్ధిదారులకు సూచించారు. కాలనీల్లో ఎదురవుతున్న సమ స్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. సమావేశంలో మండల అభివృద్ధి అధికారి, మండల తహసీల్దారు, హౌసింగ్ ఏఈ, ఏపీఎం, విస్తరణా ధికారి, పెద్దముడియం, గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

జమ్మలమడుగు, నవంబరు 19, ప్రభాతవార్త:

భారతదేశ 3వ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని శనివారం నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత జాతీయ కాంగ్రెస్‌లో ఆమె వ్యవ సాయ ఉత్పాదకతను ప్రోత్సహించి దేశం పట్ల అంకిత భావంతో పని చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమసమాజ సమితి అధ్యక్షులు వెంకట స్వామి, ప్రధాన కార్యదర్శి అవిశ శ్రీనివాసులు, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ ఎంఎస్ బాబు, చిన్నకొమెర్ల సువార్తయ్య, గొరిగె నూరు పుల్లయ్య, మాదా పురం సలవాది, ఓబులుసు పాల్గొన్నారు.

అన్నదానంతో కడుపు నింపుతున్న చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో ప్రతి శని వారం పౌర్ణమి రోజున అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించి కడుపు నింపుతున్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ అభినంద నీయుడని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నిరాశ్రయులు పాద చారులు ప్రయాణికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ మంచి రుచికరమైన భోజనం ప్రతి శనివారం ఏర్పాటు చేస్తూ ఎంతో సంతృప్తికరంగా తమ కడుపులు నింపుతున్న చల్లా రాజగోపాల్ ను అభినందించారు. ఆయన స్ఫూర్తితో పట్టణంలో ఎంతోమంది ముందుకు వచ్చి నేను వ్యాఖ్యలకు అండగా నిలుస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ రామచంద్ర రాజు రమేష్ రాజు నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు రామయ్య గౌడ్ శంకర్ భాస్కర్ గౌడ్ అక్రమ్ రమణ ప్రసాద్ జయచంద్ర నల్లం రవిశంకర్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం కప్ ప్రైజ్

అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం

బద్వేలు రూరల్, నవంబరు 19 ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీపాళెం (అనంతరాజపురం) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు స్వామివారి శరణాలతో భక్తి శ్రద్ధలతో గ్రామ శ్రేయస్సుకై అయ్యప్ప స్వామి గ్రామోత్సవ కార్యక్రమం బ్రహ్మోత్సవంగా నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి దీక్షాపరులు హాజరై స్వామి పురవీధుల గుండా శరణాలు పాడుతూ స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.

ఏపీ సీఎం కప్ ప్రైజ్‌మనీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కమలాపురం, నవంబరు 19, ప్రభాతవార్త:

కమలాపురం సీఎస్ ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ ఎం డిగ్రీ కాలేజీలో నియోజకవర్గ స్థాయి ఏపీ సీఎం ప్రైజ్‌మనీ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కమలాపురం నియోజకవర్గ స్థాయి కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడా ఎంపికలలో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకొన్న ఎమ్మెల్యే క్రీడలను క్రీడా స్ఫూర్తితో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. ఆటల వల్ల శరీర దృఢత్వానికి, మనసు తాజాగా ఉండడానికి చాలా ఉపయోగమన్నారు. కార్పొరేట్ విద్యాలయాల్లో ఇలాంటి క్రీడలకు అవకాశం ఉండదని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యతో పాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత కల్పించారన్నారు. స్థానిక కాలేజీలో అన్ని విధాలా సౌకర్యాలు కలిగి క్రీడా మైదానంతో పాటు భవనాలు, మంచి వాతావరణం ఉందని కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వైసీపీ నాయకులు ఎన్‌సీ పుల్లారెడ్డి, ఉత్తమారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసులరెడ్డి, హినయతుల్లా, ఇర్ఫాన్, పీఈటీ, శంకర్‌రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ స్టేట్ జనరల్ బాడీ సమావేశంలో పుత్తా, ఉక్కు ప్రవీణ్

కమలాపురం, నవంబరు 19, ప్రభాతవార్త:

తెదేపా కేంద్ర కార్యాలయంలో జాతీయ పార్టీ అధ్యక్షులు మరియు ఏపీ రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన స్టేట్ జనరల్ బాడీ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి డా.జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. కడప జిల్లా పరిస్థితులపై నియోజకవర్గాల తాజా పరిణామాలపై ప్రవీణ్‌రెడ్డి అక్రమ అరెస్టు విషయాల గురించి చంద్రబాబునాయుడు ఆరా తీసినట్లు తెలిపారు.

పక్కా గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

దువ్వూరు, నవంబరు 19, ప్రభాతవార్త:



మండల పరిధిలో పక్కా గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పక్కాగృహాలు, వివిధ అభివృద్ధి పనులపై గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు, సంక్షేమ ఉద్యోగులు, వెల్ఫేర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల వారీగా అభివృద్ధి పనులపై సమీక్షించారు. దువ్వూరు, గుడిపాడు, చింతకుంట జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. అలాగే ప్రత్యేకంగా కేటాయించిన గృహాలను కూడా పూర్తి చేసే విధంగా లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాలన్నారు. కొన్ని చోట్ల గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, ఆర్‌బీకేలు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వాటిని పూర్తి చేయాలన్నారు. పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడం అవివేకం

పులివెందుల రూరల్, నవంబరు 19, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం అవివేకం అని వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతోంటే సహించలేక చంద్రబాబునాయుడు ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేయడం ఆయన అవివేకానికే నిదర్శనం అని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెందులలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు కర్నూలు పర్యటనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం అవివేకం అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎలాంటి వాడో అందరికీ తెలుసునన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలని ఆప్ట్ర వికేంద్రీకరణకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. కానీ చంద్రబాబునాయుడు అమరావతిలో ఉన్న తన బినామీ ఆస్తులను కాపాడుకోవడానికి ప్రతిక్షణం అడ్డుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిచి 30ఏళ్ల వరకు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పరిపాలిస్తుందని, ఇక నువ్వు నీ మనవడితో హాయిగా కాలక్షేపం చేసుకుంటూ ఇంటి వద్ద కాలం వెళ్లదీసే సమయం దగ్గర పడిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి, వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు కిషోర్, ఖాదర్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, బలిజ సంఘం నాయకులు వీరా, అంకాలమ్మ దేవస్థాన ఛైర్మన్ బ్యాటరీ ప్రసాద్, డేనియల్, కృష్ణమూర్తి, విద్యార్థి సంఘ నాయకులు జశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఐక్యతా దినోత్సవం

వేంపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త :

వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ యోగాంజనేయులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ ఖైదీగా ఉన్న సమయంలో ఆయన రాసిన ఉత్తరాల ద్వారా ఉత్తేజం పొంది స్వాతంత్ర్య సమరంలో చదువులో ఉన్నత దశకు చేరిందన్నారు. దేశ మొదటి మహిళా ప్రధానిగా సేవలు అందించినట్లు చెప్పారు. అనేక సంస్కరణలు అమలు చేసి పేద, బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల కోసం ఆమె కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, కోఆర్డినేటరు సుబ్బయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

వేంపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త :

పులివెందులలో నూతనంగా ప్రారంభించబడిన మహిళా కళాశాల అభివృద్ధి కొరకు కృషిచేస్తామని ఉన్నత విద్యాశాఖ కమీషనరు పోలా భాస్కర్ పేర్కొన్నారు. శనివారం పులివెందుల పట్టణం లోనూతనంగా ప్రారంభించబడిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ కమీషనరు డాక్టర్ పోలాభాస్కర్ సందర్శించి కళాశాల సిబ్బందికి కళాశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ సుధీర, డాక్టర్ బాలనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, కరీం ఖాన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్లి ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనులకు భూమి పూజ

వీరబల్లి.నవంబర్ 19 ప్రభాతవార్త

మండలలో మట్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాడు నేడు పథకం ద్వారా దాదాపు 80 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఆ పనులు ప్రారంభించుటకు శనివారం భూమి పూజ చేశారు. స్థానిక ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి కలిసి భూమి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పనులు వెంటనే ప్రారంభించి నాణ్యతగా చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు అదనంగా రెండు క్లాస్ రూమ్‌లు, కాంపౌండ్ వాల్, బాత్‌రూమ్‌లు మంజూరు అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు రామాంజులు రెడ్డి, మాజీ ఎంపిటిసి నాగభూషణం, సీతంపేట వెంకట్రాజు, సర్పంచ్ గోపినాథ్‌రెడ్డి, ఎంఇవో గిరివరదయ్య, పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు

సంబేపల్లె.నవంబర్ 19 ప్రభాతవార్త

విద్యార్థులు ఇతరులతో పోటీపడినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల లైబ్రేరియన్ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శనివారం సాయంత్రం పాఠశాలలో బహుమతులు ప్రదానం చేశారు. బహుమతులు పొందిన వారిలో సాయిచరణ్య, శిరీష, పావని, అంజలి, తరుణ్‌కుమార్ గౌడ్, నరేంద్రరాజు, నరేష్‌కుమార్‌రాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలతోనే జ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులు గ్రంథాలయాలను విరివిగా ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులతో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ గ్రంథాలయ వారోత్సవాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సాయినాథ్, ఉపాధ్యాయులు మార్లఓబుల్‌రెడ్డి, వెంకట్రాజు, రెడ్డెయ్యరెడ్డి, నబిరసూల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం

టి.సుండుపల్లె.నవంబర్ 19 ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి వైకాపా నేత యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి పది లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగిదని శనివారం గ్రామస్తులు తెలిపారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని ఏటిగడ్డ రాచపల్లె సమీపంలో వెంకన్న ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ చేశారు. ఆలయ నిర్మానం కోసం పది లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం అజయ్‌రెడ్డి ఔదార్యానికి నిదర్శనమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలందరికి మంచి జరగాలని, మండల ప్రజలు, రైతులు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో తులతూగాలని మనసులోస్మరించుకుని ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మిన్నం రెడ్డి గంగిరెడ్డి, మిన్నంరెడ్డి మౌర్యరెడ్డి, ఆలయ కమిటి మెంబర్‌లు రెడ్డయ్యరాజు, ఏటిగడ్డ రాచపల్లె, పెద్దబలిజపల్లె గ్రామస్థులు, గోవింద భక్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెరగాలి

–టీటీడి మాజీ పాలకమండలి సభ్యుడు ప్రసాద్‌బాబు

రాయచోటి.నవంబర్ 19 ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెరగాలని టీటీడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. రాయచోటి పట్టణం మాసాపేట రెడ్డివారి పల్లెలో శ్రీసీతారామాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రసాద్‌భాబు మాట్లాడుతూ సమాజం సన్మార్గంలో ప్రయాణించాలంటే ప్రతి ఒక్కరిలో భక్తిభావాలు ఉండాలన్నారు. ప్రజలలో ఈర్షద్వేశాలు పెరుగుతున్నాయని వాటిని విడనాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెంగలరాయుడు, శ్రీనవాసులు, అయ్యవారురెడ్డి, ఈశ్వరప్రసాద్, శ్యామ్‌కుమార్, మలిరెడ్డి, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

న్యాయమూర్తులు ఆవివిఎస్ మురళీకృష్ణ, సరస్వతి

రాజంపేట అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త

ప్రతినెలలో నిర్వహించే లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కేసుల నుంచి బయటపడాలని రాజంపేట జిల్లా అదనపు 3వ న్యాయమూర్తి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ కోరారు. శనివారం లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సత్వర న్యాయం అందించడంతో పాటు కక్షిదారుల మధ్య రాజీ ద్వారా కేసులను పరిష్కరించే ఉద్దేశించిన కార్యక్రమమే లోక్‌అదాలత్ అన్నారు. మరోవైపు రాజంపేట సబ్‌జైలులో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి సరస్వతి, ఊటుకూరులో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో జూనియ ర్ సివిల్‌జడ్జి ఎం.సంధ్యారాణిలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తన హక్కులను తెలుసుకోవాలన్నారు. కోర్టులో న్యాయ సలహాలు ఉచితంగా అందజేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖైదీల్లో పరివర్తన అవసరమన్నారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ, న్యాయవాదు లు ఎస్.కృష్ణకుమార్,న్యాయసేవ అధికార సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం, పడిపూజ

హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేకం

కాశినాయన, నవంబరు 19 ప్రభాతవార్త :

మండలంలోని ఆనంవారిపల్లె గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి గ్రామోత్సవం మరియు పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించడం జరిగింది. గ్రామోత్సవంలో అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలలో పలువురు అయ్యప్ప గురుస్వాములు, దీక్షాపరులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమాలు నిర్వహించారు. అరటి మండపాలతో గుడి నిర్మించి హరిహర పుత్రుడు శబరిమలై అయ్యప్ప స్వామికి పచ్చ తోరణాల మధ్య అభిషేకం ఘనంగా నిర్వహించారు. 18 కలశాలతో ప్రతి మెట్టుకు ఒక కలశంతో కర్పూర జ్యోతులు వెలిగించి 18 మెట్లకు సాక్షాత్తు శబరిమలైలో జరిగే అభిషేకం ఎలా ఉంటుందో అదే విధంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. గురుస్వాములతో పాటు మణికంఠలు, కన్య స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అయ్యప్పస్వామికి కుంకుమార్చనతో పాటు గణపతిపూజ, కలశ పూజ, గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం వెంట చెక్క భజనలు, కోలాటం లాంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించేలా గ్రామస్తులు నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో గ్రామస్తులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగినది.

విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : శివసాయి

రైల్వేకోడూరు, నవంబరు 19 ప్రభాతవార్త

సమాజంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు పునాదులుగా గ్రంథాలయాలను వాడుకోవాలని ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. గ్రంథాలయ శనివారం 55వ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గత వారం రోజులుగా గ్రంథాలయంలో వివిధ రకాల పోటీలను ప్రతిరోజు విద్యార్థులకు ఏర్పాటు చేసి అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.కార్యక్రమానికి దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా పోటీల్లో గెలుపొందిన వారికి కూడ కన్సోలేషన్ బహుమతులను అందజేసినట్లు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, అన్వర్‌బాషా, రమేష్, రవూఫ్, సుబ్రమణ్యం, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబూ రాజనీతిని తెలుసుకో : పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 19 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజనీతిని తెలుసుకోవాలని రైల్వేకోడూరు వైసిపి సీనియర్ నాయకులు, అన్నమయ్య రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాయలసీమ ద్రోహి, అభివృద్ధి నిరోధకుడు అనడం అత్యంత నీచమైన విషయమని అన్నారు. రాయలసీమలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత అభిమానం ఉన్న నాయకులని, రాయలసీమలో ప్రతిఒక్కరూ ముఖ్యమంత్రికి ఇంటికి పెద్దకు మారుడుగా కొలుస్తారని, అటువంటిది కర్నూలు జిల్లాలో చంద్రబాబునాయుడు వైసిపిపై దుర్భాషలాడడం నీచమైన విషయమని అన్నారు. ఇటీవల కొన్ని తోట పార్టీలు వచ్చి చౌకబారు ప్రకటనలు చేస్తూ తమ నాయకుడు గుంతలు పూడ్చాడని, రైతులను ఆదుకొంటున్నారని, ఇప్పటికైనా ఇటువంటి పిచ్చి పిచ్చి ప్రకటనలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, బుడిగి శివయ్య, అన్వర్‌బాషా, సుధాకర్‌రాజు, బిసి విజిలెన్స్ అండ్ మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, సిహెచ్ రమేష్, సర్పంచ్‌లు దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, శ్రీరామ్‌వినోద్, వైసిపి నాయకులు మల్లు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, సిద్దయ్య, రాజారెడ్డి, మండల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

బద్వేలు అర్బన్, నవంబరు 19 ప్రభాతవార్త :

బద్వేలు, గోపవరం మండలాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ శుక్రవారం బద్వేలు బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపు 20 పాఠశాలల నుండి వారి వారి టీమ్‌లుగా పాల్గొని టెస్ట్‌ను బద్వేలు మండల విద్యా శాఖాధికారి నాగయ్య, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి లు సందర్శించడం జరిగింది. బద్వేలు మండల ప్రభుత్వ పాఠశాల నుండి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలువగా ప్రైవేట్ పాఠశాలల నుండి సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాల, షిరిడిసాయి పాఠశాలలు నిలిచాయి. గోపవరం మండలం నుండి జడ్పీ ఉన్నత పాఠశాల, రాచాయపేట ఉన్నత పాఠశాల, ప్రైవేట్ పాఠశాలల నుండి లక్ష్మీ విద్యారణ్యం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాగేంద్ర బాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ సలహాదారులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జయసుబ్బారెడ్డి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గండిక్షేత్రాన్ని సర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు

చక్రాయపేట, నవంబర్ 19ప్రభాతవార్త:

జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చిన్నరాముడు, వారి కుటుంబ సభ్యులు శనివారం గండిక్షేత్రంలో స్వామివారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్శాలువలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. గండిక్షేత్రం కార్తీక మాసం నాల్గొవ శనివారం కావడంతో భక్తుల రద్ది కొనసాగింది. అన్నదానం

శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ఛైర్మన్ చిత్తా

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 19ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని అతి పురాతనమైన బాలా త్రిపుర సుందరిదేవి రామలింగేశ్వర స్వామి ఆలయం (శివాలయం)లో రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ఛైర్మెన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ఆలయ గౌరవాధ్యక్షుడు తులసి సుధాకర్, భాస్కర్‌రెడ్డి, మద్దిలేటి ప్రగతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిరుమల పాదయాత్రకు వెళ్తున్న ఆకేపాటికి బ్రహ్మరథం

ఓబులవారిపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:

ఉమ్మడి జిల్లాల జడ్పీచైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డికి అడుగడుగునా వైసీపీ శ్రేణులు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంస్కృతిక కార్యక్రమాల నడుమ తిరుమలకు వెళ్తున్న పాదయాత్రలో శనివారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట, ఓబులవారిపల్లె, మంగంపేట, ముక్కవారిపల్లె రైల్వేకోడూరు ప్రాంతాల్లో జాతీయ రహదారిలో వైసీపీ శ్రేణులు తిరుమల పాదయాత్రకు వెల్తునన్న ఆకేపాటికి అడుగడుగునా భక్తులు, వైసీపీ నాయకులు ఆయన్ను సత్కరించి అన్ని విధాలా ఆయనకు జనం నీరాజనాలు పలికారు. అనంతరం ముక్కవారిపల్లె ప్రముఖ వైసీపీ నాయకులు ముక్కా ఫౌండేషన్ అధ్యక్షులు ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ పాఠశాలలో భోజన వసతి కల్పించి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమలేసుని దర్శించుకుంటున్న భక్తులకు భోజన వసతి కల్పించడం ఎంతో పుణ్యకార్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. వేల మందిని తిరుమలకు తీసుకెళ్తున్న అమర్‌నాథ్‌రెడ్డికి ఎంతో కలియుగ వాసుడు తోడుండాలని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఏపీటూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి, ప్రముఖ నాయకులు పోలా శ్రీనివాసులు ండ్లి, సర్పంచులు జరుగు నారాయణరెడ్డి, పాపిరెడ్డి, జయపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, టి.భరత్‌కుమార్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ప